
# మోసం

## నందం రామారావు




అప్పు నిప్పు!

అప్పు ముప్పు!

నిప్పు, ముప్పు కలిస్తే ఎలా వుంటుందో తెలీదుగానీ ఓ సారి చైతన్యను కలుద్దాం.

అవును చైతన్య మీకు తెలీదు కదూ!

చైతన్య అందగాడు. మీదుమిక్కిలి మంచివాడు.

అందరికీ ఉపకారం చేయాలనే మనస్తత్వం గలవాడు.

కేంద్రప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్నాడు.

ఇంకా పెళ్ళి కాలేదు.

"ఎందుకని?'

"తప్పు. అలా అడక్కూడదు. అతనికి పెళ్ళి కాలేదు గనుక అతని దగ్గర డబ్బుంది''.

'అయితే మనం అప్పు అడగొచ్చు''.

"ఉష్ మాట్లాడకు. అదిగో అటు చూడు. చైతన్య దగ్గరకు ఎవరో వస్తున్నారు''.




**"పోస్టల్ శాఖ" ఎందుకు?**

ముప్పై మైళ్ళ దూరంలో ఉన్న ఊరుకి మూడు రోజుల్లో "ఉత్తరాలు" అందించడానికి!

* * *

**"ప్రజాసేవ" అంటే...?**

ప్రజాధనాన్ని "స్వంత ధనం"గా ఖర్చుపెట్టుకోవడం!

* * *

**"మధుపానం" దేనికి?**

"మత్తెక్కి" దొర్లడానికి!

* * *

**నేటి "సినిమారంగం" ఎందులో "ముందంజ" వేస్తోంది?**

"స్క్రీన్ టెస్ట్" లేకుండా, "సోలముఖం", "సొట్టముఖం", "సోడాబుడ్డి ముఖం" గలవాళ్ళను కూడా "హీరోలు"గా పరిచయం చెయ్యడంలో!

* * *

**నేటి సినీ హీరోల "ఫ్యాషన్...?"**

మాసిన గెడ్డాలతో "ఫోజు" ఇవ్వడం!

* * *

**"గయ్యాళి భార్య"తో "కాపురం...?"**

"క్షణ క్షణ గండం"!

* * *

**"డబ్బు"తో పాటే పెరిగేది?**

ఒంట్లోని "రోగం"!

* * *

**"షాపింగ్" దేనికి?**

"పర్స్ బరువు" తగ్గించడానికి!

* * *

**దేవుడికి "కొబ్బరికాయ" ఎందుకు కొడ్తారు?**

ఇంట్లో ఆ రోజు "పచ్చడి"కి కూడా పనికొస్తుందని!

* * *

**థియేటర్లలో "డి.టి.యస్. సిస్టం" దేనికి?**

"చెవులు రిపేరు" కావడానికి!

* * *

**"ఆకాశం"లో "చందమామ" ఎందుకు?**

పిల్లలకు "బువ్వ" తినిపించడానికి!

* * *

**కార్మికులకు "బోనస్"లు దేనికి?**

చేసిన "అప్పులు" తీర్చడానికి!

* * *

**పెద్దలు చెప్పే "సూక్తులు" ఎందుకు?**

ఓ "చెవి"తో విని, మరో "చెవి"తో వదిలెయ్యడానికి!

---

"అవును. ఎవరో వస్తున్నారు... అరే... మన మన్మధరావు.

* * *

"గుడ్‌మార్నింగ్ చైతన్యా!"

"మీరా! రండి... రండి".

"రూమ్‌లో ఉంటావో వుండవోనని కంగారుపడుతూ వచ్చాను".

"అంత అవసరం ఏమొచ్చింది?'

"అవసరమే. పీకమీదకొచ్చింది. ఓ వెయ్యి రూపాయలు కావాలి. మళ్ళీ జీతాల్లో ఇచ్చేస్తాను".

"అలాగే!"

"నీ రుణం తీర్చుకోలేనిది. ఎప్పుడడిగినా లేదనకుండా ఇస్తావ్. ప్చ్ ... నేనే అనుకున్న టైమ్‌కు ఇవ్వలేకపోతున్నాను.".

"నాలుగు రోజులు ఆలస్యమైనా ఇస్తూనే ఉన్నారుగా!"

"ఇవ్వకపోతే ఎలా?. మళ్ళీ నీ దగ్గరకు రావాలి గదా!"

చైతన్య లేచి బీరువాలోంచి వెయ్యి రూపాయలు తీసి మన్మధరావుకిచ్చాడు.

"నీ మేలు మర్చిపోలేను చైతన్యా... వస్తా!' అంటూ మన్మధరావు వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిపోగానే చైతన్య ఏదో నవల చదవడంలో మునిగిపోయాడు.

అరగంట గడిచి వుంటుంది.

"గదిలోనే ఉన్నావ్! చాలా థ్యాంక్స్‌రా బాబూ!!" అంటూ హడావిడిగా మోహనకృష్ణ వచ్చాడు.

"ఏమిటి విశేషం?"

"విశేషమా? నువ్విప్పుడు గనుక నాకు దొరక్కపోతే ఇంత విషం తాగి ఈ గుమ్మం దగ్గర ఆత్మహత్య చేసుకుని ఉండేవాడిని".

"ఇంతకూ ఏమిటి విషయం?" నవ్వుతూ అడిగాడు చైతన్య.

"నేను 'విషం' అంటుంటే నువ్వు 'విషయం' అంటావేమిట్రా? నువ్వు లేకపోతే ఎంత అవమానంరా?'

"ఎవరికిరా అవమానం?"

"ఎవరికా? ఎవరికని అడుగుతున్నావురా బాలకా? లెంపలేసుకో. కళ్ళు పేలిపోతాయ్!"

"అబ్బ చెప్పరా బాబూ!" అంటూ చైతన్య లెంపలేసుకున్నాడు.

మోహనకృష్ణ తాపీగా కుర్చీలో కూర్చుని సిగరెట్టు వెలిగించి - "ఒరేయ్ చైతన్యా! నువ్వు కలకాలం వర్థిల్లాలిరా. నీ ఆరోగ్యమే మహాభాగ్యం".

"సూటిగా చెప్పరా!"

"సూటిగా! అంతేగా! ఐతే నోట్ చేసుకో! ఇవాళ తారీకెంత? పదహారు. పదహారు ఉదయం పదకొండు గంటలకు నా మందాకిని సినిమాకెడదామంది".



## నాకేం తెలీదు

వివేక్ ఒబెరాయ్, రాణీముఖర్జీల మధ్య ప్రేమాయణం ముదిరిపాకాన పడటంతో వివేక్, అతని ప్రియురాలు గుర్‌ప్రీత్ మధ్య గొడవలు వచ్చి విడిపోయారనే రూమర్స్ బాలీవుడ్‌లో బలంగా వినిపిస్తున్నాయి. వివేక్ మాత్రం 'ఐలవ్ రాణి' అంటున్నా, రాణీముఖర్జీ మాత్రం 'నేను కూడా వివేక్‌ను లవ్ చేస్తున్నాను, కానీ దీనికి వివేక్ పెళ్ళి చెడిపోవడానికి లింకేమిటి, నాకే పాపం తెలీదు అని అమాయకంగా అంటోంది. మా ఇద్దరి మధ్యా ఫ్రెండ్షిప్పే తప్ప రొమేన్స్‌కు తావులేదని, ఇద్దరూ మొండిగా వాదిస్తున్నారు. అయినా నిజాన్ని ఎంతకాలం దాచగలరో చూద్దాం.

"అయితే ఇంకేం వెళ్ళు. చాలా లక్కీ ఫెలోవిరా!"

"ఏ ముఖం పెట్టుకెళ్ళను?"

"పోనీ నన్ను వెళ్ళమంటావా?"

"ఒరేయ్ బాబూ! అంత పని చేయకురా. నువ్వు ఫైనాన్సరవని తెలిస్తే, నీ రూమ్ ముందు అందమైన ఆడపిల్లలు క్యూ కడతారు. ప్రేమికులు వర్ధిల్లాలంటే నీ లాంటి మిత్రులు మాకు అవసరం".

"ఇంతకూ ఎంత కావాలంటావ్?"

"అదీ స్నేహమంటే. ఓ ఐదొందలు. ప్రస్తుతానికి చాలు. అవసరమైతే మళ్ళీ అడుగుతాను. మా చైతన్య జిందాబాద్" అంటూ జిందాబాద్ ఫోజులో నిలబడ్డాడు మోహనకృష్ణ.

"ఐదొందలూ జిందాబాద్" అంటూ చైతన్య మోహనకృష్ణకు డబ్బందించాడు.

* * *

అది కేంద్ర ప్రభుత్వ కార్యాలయం.

ఆఫీసుకుండవలసిన అర్హతలన్నీ ఉన్నాయి. ఒకటే సందడి... మంతనాలు.... ఒకరికొకరు విష్ చేసుకోవడం... ఎడతెరిపి లేకుండా ఫోన్లు మ్రోగడం... ప్యూన్లు హడావిడిగా ఫైల్స్ పట్టుకుని తిరగడం... కాఫీలూ, టీలూ... అబ్బో! ఒకటే హడావిడి.

చైతన్యకు అర్జెంటుగా చేయవలసిన పని ఒకటి తగిలింది.

అంచేత, అతను తలెత్తకుండా చకచకా రాసుకుంటున్నాడు.

సరిగ్గా అటువంటి సమయంలో సత్యానందరావు వచ్చాడు.

"సత్యానందరావు ఎవరు?"

"సిల్లీ ప్రశ్న!"

"సత్యానందరావు ఎవరా? ఆ ఆఫీసులో అతను క్లర్క్".

చేసిన పన్లకూ, చేయవలసిన పన్లకూ అతను మంచినీళ్ళలా డబ్బు పుచ్చుకుంటాడు.

నిత్యజీవితంలో మంచినీళ్ళు మనిషికి ఎంత ముఖ్యమో, సత్యానందరావుకు ఆఫీసులో పనులు చేసి డబ్బు తీసుకోవడం అంత ముఖ్యం. అయినా, అతనికి ఎప్పుడూ డబ్బు అవసరంగానే ఉంటుంది.

రాసుకుంటున్న చైతన్య ఎందుకో తలెత్తి తనకెదురుగా నుంచొని వున్న సత్యానందరావును చూసి ఆశ్చర్యపోయాడు. అతను చాలా దిగులుగా వున్నాడు. గడ్డం మాసింది. జుట్టు అడ్డదిడ్డంగా వుంది.

"ఏవిటలా ఉన్నావ్ సత్యా" అన్నాడు చైతన్య. అతన్ని చూస్తుంటే జాలిగా వుంది.

"అర్జెంటు, నీతో కొంచెం మాట్లాడాలి".

చైతన్య కాదనలేకపోయాడు.

ఇద్దరూ మనుషుల్లేని ఒకచోట కొచ్చారు.

"చైతన్యా! అర్జంటుగా నాకు డబ్బు కావాలి" అన్నాడు.

సత్యానందరావు ఇలా అడగడం, చైతన్య ఇవ్వడం మామూలే.

అయితే, సత్యానందరావులో ఒక ప్రత్యేకత ఉంది. అతను ఎప్పుడు అప్పు తీసుకున్నా అనుకున్న తేదీకి డబ్బు ఖచ్చితంగా ఇచ్చేసేవాడు.

సత్యానందరావు ఎప్పుడు డబ్బు తీసుకున్నా, ఆ డబ్బు తీర్చడానికి కనీసం నెలరోజులైనా గడువు పెట్టేవాడు. అది సహజమే గదా! ఐదేసి, ఆరేసి వేలు అప్పు తీసుకున్నప్పుడు ఆ మాత్రం గడువు తప్పదు గదా! పైగా అతను క్లర్క్.

"వచ్చే నెల ఇరవైకి మళ్ళీ నీకు డబ్బు సర్దుతాను" అన్నాడు సత్యానందరావు.

"ఎంత కావాలి?'

"ఐదు వేలు. చైతన్యా! ఎంతో అవసరమైతేనే నిన్ను అడుగుతానని తెలుసుగదా! ఇవి కాళ్ళనుకో" అంటూ చేతులు పట్టుకున్నాడు.

చైతన్యకు అతని వాలకం చూసి నవ్వొచ్చింది. నవ్వేసి, "ఉండు సత్యానందరావ్! చేతులకు చెప్పులు తొడుక్కొస్తాను. చేతులు పట్టుకుని కాళ్ళనుకోమన్నావుగా" అన్నాడు.

ఆ మాటలకు సత్యానందరావు సిగ్గుపడిపోయాడు.

చైతన్య సీటు దగ్గరకొచ్చి ఐదు వేలకు చెక్కు రాసి సత్యానందరావుకి ఇచ్చాడు.

సత్యానందరావుకి ఇంతింత డబ్బులెందుకో! అతనికి చెడు అలవాట్లు ఉన్నట్టు ఎక్కడా దాఖలాలు కూడా లేవు. విపరీతంగా ఖర్చు చేస్తాడా అంటే అదీ లేదు.

"ఏరా! ఆ సత్యానందరావుకి ఎంతిచ్చావ్?' కొలీగ్ బ్రహ్మం అడిగాడు.

"పాపం! ఎంతో అవసరమైతేనే అడుగుతాడు".

"అది సర్లే! ఎంతిచ్చావ్?"

"అవసరమంటావా?"

"అవసరమైనవాళ్ళకి అప్పు ఇవ్వడం తప్పు లేదు. అవసరం లేని వారికి కూడా అప్పు ఇవ్వడమే తప్పు!"

"నువ్వనేది?"

"స్నేహితులకు అవసరం వచ్చినప్పుడు ఆదుకోడవమనే నీ ఉదారబుద్ధికి జోహార్లు. కానీ ఆ సత్యానందరావు ఒట్టి వెధవ. నిన్ను అప్పు పేరుతో దగా చేస్తున్నాడు".

చైతన్య ఆశ్చర్యంగా బ్రహ్మంకేసి చూశాడు.

"వాడు నీ దగ్గర అప్పు తీసుకుంది ఎందుకో తెలుసా?"

సత్యానందరావు గురించి ఏ రకమైన చెడు వినవలసి వస్తుందోనని చైతన్య ఆందోళన చెందాడు.

"చైతన్యా! అడుగుతున్నానని మరోలా భావించకు. సత్యానందరావు దగ్గర నువ్వు ఇచ్చిన డబ్బుకు వడ్డీ తీసుకుంటున్నావా?"

ఆ మాట వినడంతోనే చైతన్యకు ఎక్కడ లేని కోపం వచ్చింది.

బ్రహ్మంను చాచి లెంపకాయ కొట్టాలని పించింది.

"నువ్వేం మాట్లాడుతున్నావో తెలుసా బ్రహ్మం?"

"నీకు కోపమొస్తుందని నాకు తెలుసు. మనుషుల నైజం తెలియాలనే నా ఉద్దేశం... నువ్వు అప్పుగా ఇచ్చే ఆ డబ్బు..."

ఇంతలో తెలిసినతను వచ్చి బ్రహ్మంను పిలవడంతో "ఇప్పుడే వస్తా"నంటూ వెళ్ళిపోయాడు. చైతన్య సీట్లో కూర్చున్నా సరిగ్గా పనిచేయలేకపోయాడు.

ఈ లోపల సత్యానందరావు బ్యాంక్‌లో చెక్కు మార్చుకుని వచ్చాడు. చైతన్య దగ్గరకొచ్చి "చైతన్యా! ఈ రోజు నా పరువు నిలిపావ్. లేకపోతే ఏమైపోయేవాడినో? నీ సహాయాన్ని ఈ జన్మలో మర్చిపోలేను" అన్నాడు.

చైతన్య నవ్వి ఊరుకున్నాడు.

ఆ సాయంత్రం అందరూ ఆఫీసులోంచి వెళ్ళిపోతున్న సమయంలో హడావుడిగా బ్రహ్మం వచ్చి "మరోలా అనుకోకురా! నువ్వు అప్పుగా ఇస్తున్న ఆ డబ్బును సత్యానందరావు ఎక్కువ వడ్డీలకు ఇస్తూ డబ్బు సంపాదిస్తున్నాడు. ఇది నిజం" అని చెప్పి వెళ్ళిపోయాడు.

బ్రహ్మం చెప్పిన మాట వినడంతోనే చైతన్య ముందు ఆశ్చర్యపోయాడు.

ఆ తర్వాత సరదాగా నవ్వుకున్నాడు.

* * *

నాలుగు నెలలు గడిచిపోయాయి.

ఈ మధ్య చైతన్య ఎందుకో ఉత్సాహంగా ఉండడంలేదు. ఎవరితోనూ చనువుగా మాట్లాడ్డం లేదు. కారణం ఏమిటో సరిగ్గా ఎవరికీ తెలీదుగానీ, అతని గురించి ఓ వార్త గుప్పుమంది.

చైతన్య కాలేజీలో ఫైనలియర్ చదువుతున్న శకుంతలను ప్రేమించాడని, ఆ అమ్మాయి కోసం చాలా ఎక్కువగా డబ్బు ఖర్చుచేస్తున్నాడని. ప్రస్తుతం అతను డబ్బు కోసం చాలా ఇబ్బందులు పడుతున్నాడని!

ఓరోజు ఆఫీసులో చైతన్య, సత్యానందరావు దగ్గరకెళ్ళి "సత్యానందరావ్ ఓ నాలుగు వేలు అప్పుగా ఇవ్వు. త్వరలో సర్దుతాను. చాలా అవసరంగా ఉంది. ఇంటికి ఫోను చేశాను. డాడీ పంపుతారు. చెప్పకూడదనుకో. నా గురించి వినే వుంటావు. శకుంతల అనే అమ్మాయిని త్వరలో పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను" అన్నాడు.

"చైతన్యా! నిన్ను చూస్తుంటే జాలేస్తోంది. ప్రేమ కోసం ఎక్కడ లేని డబ్బు ఖర్చు పెట్టకూడదు. శకుంతల ధనవంతుల అమ్మాయని విన్నాను. నేర్పుగా ఆమె నుంచే డబ్బు గుంజటం నేర్చుకో. డబ్బుకు డబ్బు, ఎంజాయ్‌కి ఎంజాయ్!"

సత్యానందరావు మాటకి చైతన్యకి ఎక్కడలేని కోపం వచ్చింది.

"చూడు సత్యానందరావ్! నా వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడకు. నీకు అవసరంలో చాలాసార్లు సహాయం చేశాను. నీ దగ్గరుంటే ఇవ్వు. అంతేగానీ నీతులు చెప్పొద్దు. నా ప్రేమను గురించి చీప్‌గా మాట్లాడొద్దు".

"చైతన్యా! నీకు కోపమొచ్చిందనుకుంటాను. ఐయామ్ సారీ! నిజంగా నా దగ్గర డబ్బు లేదు. నిన్నే అడుగుదామనుకుంటున్నాను".

"పోనీ ఎక్కడైనా తీసుకుని ఇవ్వు. ఇంటరస్ట్ ఇద్దాం".

"చాలా కష్టం చైతన్యా!"

"అలా అంటే ఎలా సత్యానందరావ్! నువ్వే నాకు బాగా తెలిసినవాడివి. నువ్వు కాకపోతే నాకెవరు సహాయం చేస్తారు?" చైతన్య ప్రాధేయపడ్డాడు.

"సరే ప్రయత్నం చేస్తాను. నువ్వు అడిగినందుకైనా తల తాకట్టు పెట్టి డబ్బు తీసుకొస్తాను. ఓ గంటలో వస్తాను" అని చెప్పి గబగబా బయటకి వెళ్ళాడు.

సత్యానందరావు డబ్బు ఎలా సంపాదించాడో ఏమో గానీ చైతన్యకు నాలుగు వేలు ఇచ్చి "నీ కోసం శ్రమ పడవలసి వచ్చింది. మిత్రుడికి సహాయం చేస్తున్నందుకు చాలా గర్వంగా ఫీలవుతున్నాను..." అంటూ ఆగిపోయాడు.

"ఏమిటలా ఆగిపోయావ్ సత్యానందరావ్?"

"నూటికి ఐదు రూపాయలు వడ్డీ అన్నారు. ఈ నోటు మీద రెవెన్యూ స్టాంపు అంటించిన చోట సంతకం చెయ్యి చాలు".

"సంతకమా?"

"అవును. ఇవన్నీ మామూలే. నేను మార్వాడీ దగ్గర అప్పు తీసుకొచ్చాను. అక్కడ నేను నోటు మీద సంతకం చేసి తీసుకొచ్చాను..."

"మరి ఇది...?"

"నా పేరున ఇస్తున్నట్టుగా రాశాను. ఇవన్నీ మామూలే. నువ్వేం ఆలోచించకు చైతన్యా! నీ అవసరంలో నేను ఆదుకున్నందుకు నాకెంతో సంతోషంగా వుంది. ఇదిగో ఇక్కడ... ఇక్కడ.. సంతకం పెట్టు చాలు..."

చైతన్య ఆ డబ్బు వద్దని చెబుదామను కున్నాడు. కానీ తనకు డబ్బు అవసరం. తీసుకోక తప్పదు!

* * *

ఆ సాయంత్రం చైతన్య ఆఫీసు నుంచి బయటకొస్తూ మూల నుంచి మాటలు వినిపిస్తుంటే ఆగిపోయాడు.

"సారీ బ్రదర్! మధ్యాహ్నమే చైతన్యకు ఇంటరస్ట్‌కు డబ్బిచ్చాను" ఆ మాటలన్నది సత్యానందరావ్.


"మీరలా అంటే ఎలా?"

"ఏం చేయను బ్రదర్! చైతన్య మంచి పార్టీ. పైగా ఐదు రూపాయలు వడ్డీ. డబ్బు రొటేషన్ తిప్పేది సంపాదన కోసమే గదా!"

"నేనూ అంత వడ్డీ ఇస్తాను..."

"రేపు కనబడు ఇస్తాను" అన్నాడు సత్యానందరావు.

ఆ మాటలు వింటూనే చైతన్యకు అమితమైన కోపం వచ్చింది. వెళ్ళి సత్యానందరావును ఒక



తన్ను తన్నాలనిపించింది. లోకంలో చాలా మంది మోసగాళ్ళు ఉన్నారు. కానీ ఈ రకమైన మోసగాళ్ళు ఉంటారని గానీ, స్నేహంగా వుంటూ ఆ స్నేహంతో వడ్డీ వ్యాపారం చేసే నీచులుంటారని గానీ తనెప్పుడూ ఊహించలేదు. ఇటువంటి రాస్కెల్స్‌ని నిలువునా కాల్చిపారెయ్యాలి.

బ్రహ్మం చెప్పినా తాను తేలిగ్గా కొట్టి పారేశాడు. తనిప్పుడు ప్రత్యక్షంగా చూశాడు. సత్యానందరావు తన దగ్గరే అప్పు తీసుకుని ఆ డబ్బు తనకు మళ్ళీ వడ్డీకి ఇచ్చాడు సెభాష్ సత్యానందరావ్! సెభాష్...!

✳ ✳ ✳

ఓ రోజు చైతన్య టేప్‌రికార్డర్‌లో పాటలు వింటూ గదిలో వుండగా సుడిగాలిలా సత్యానందరావ్ వచ్చాడు. అతను రావడమే చాలా దూకుడుగా వచ్చాడు.

"రా... సత్యానందరావ్!" అంటూ ఆహ్వానించాడు చైతన్య. "చైతన్యా! అప్పుగా తీసుకున్న డబ్బు నువ్వింతవరకు ఇవ్వలేదు. అవతల నాకు వత్తిడి ఎక్కువైంది".

"నాలుగు రోజులాగు. తప్పకుండా ఇచ్చేస్తాను..."

"ఇప్పటికే చాలా వాయిదాలు వేశావ్. ఈ రోజు నువ్వు ఇవ్వాలి. నేను వెళ్ళాలి".

"కాస్త టైమివ్వు!"

"అదేం కుదరదు. నీ మాట నమ్మి నేను అవతల వడ్డీకి తీసుకొచ్చి నీకిచ్చాను".

"నిజమే సత్యానందరావ్! కానీ ... నా పరిస్థితి...."

"అంతగా నీ దగ్గర డబ్బు లేకపోతే ... నీ మెళ్ళో వున్న గొలుసు తాకట్టు పెట్టి ఇవ్వు" చాలా ఖచ్చితంగా అన్నాడు సత్యానందరావు.

ఆ మాటకి చైతన్య కోపంగా లేచాడు.

"మిస్టర్ సత్యానందరావ్! నీ లాంటి నీచులుండబట్టే స్నేహానికి విలువ లేకుండా పోయింది. నీ నాటకం నాకు తెలుసు. ఎక్కడో వడ్డీకి తీసుకొచ్చినట్లుగా నాటకమాడి నా దగ్గర తీసుకున్న డబ్బునే నాకు మళ్ళీ వడ్డీకిచ్చావ్. ఇటువంటి విషయాల్లో యు ఆర్ వెరీ గ్రేట్!"

"ఏంటీ నువ్వు మాట్లాడేది?"

"నీకు తెలిసేట్లే మాట్లాడుతున్నాను. నీ బుద్ధి తెలుసుకోవడం కోసమే నీ దగ్గర వడ్డీకి అప్పు తీసుకున్నాను. శకుంతలను ప్రేమించినట్లుగా నటించి, డబ్బుకు ఇబ్బంది పడుతున్నట్లుగా నటించాను. ఈ నాటకంలో నీ నిజస్వరూపం బయటపడింది. మిస్టర్ సత్యానందరావ్! స్నేహం కోసం ప్రాణమిచ్చే మిత్రుడ్ని నేను. నీకు ఎంత డబ్బు కావాలంటే అంత నోటిమాటతో ఇచ్చాను. నీ ఇబ్బందుల్లో, నీ అవసరాల్లో ఆదుకుంటున్నానని స్నేహితుడిగా ఎంతో ఆనందించాను. కానీ నువ్వు చేసిందేమిటి? నేనిచ్చిన డబ్బుతో వడ్డీవ్యాపారం చేస్తున్నావ్!"

"ఎవరో గిట్టనివాళ్ళు నీకు చెప్పి వుంటారు".

"ఎవరో చెబితే నమ్మేంత ఫూల్‌ని కాను. ప్రత్యక్షంగా విన్నాను. సత్యానందరావ్! పెద్దలు ఆశించి మనకు పేర్లు పెడతారు. ఆ పేరు పెట్టినందుకైనా మనం ఆ పేరును సార్థకం చేయడానికి ప్రయత్నించాలి".

"ఇప్పుడీ ఉపోద్ఘాతాలన్నీ నాకనవసరం. ముందు డబ్బివ్వు".

"అలాగే ఇస్తాను" అంటూ చైతన్య బీరువా తీసి అందులోంచి కవరు బయటకు తీశాడు.

"ఈ కవర్‌లో నువ్విచ్చిన డబ్బుతో పాటు వడ్డీ డబ్బు కూడా ఉంది. తీసుకో. చూడు సత్యానందరావ్! నీ స్వార్థం కోసం ఎదుటివారిని మోసం చేయకు. చేతనైతే సహాయం చేయడం అలవర్చుకో. నా నమ్మకంమీదా, మన స్నేహం మీదా కోలుకోలేని దెబ్బకొట్టావ్. ఇంద తీసుకో" అంటూ ఆ కవరు ఇచ్చాడు. సత్యానందరావు ఆ కవరు అందుకుని "అయితే ..." అంటూ ఇంకేదో చెప్పబోయాడు.

"నీకు మాట్లాడే అర్హత లేదు. గెటవుట్ ఫస్ట్. స్నేహం పేరుతో వ్యాపారం చేసే మనుషులంటే నాకసహ్యం. ముందిక్కడ నుంచి వెళ్ళు" చైతన్య కోపంతో ఊగిపోయాడు.

ఇంత జరిగినా సత్యానందరావు లాంటి మనుషులు మోసం చేసేవారు ఈ సమాజంలో చాలామందే ఉన్నారు.

అటువంటి వారే ఈ దేశంలో వర్ధిల్లాలి!

జిందాబాద్ సత్యానందరావ్!!

✳

## ఒట్టేసి చెబుతున్నా!

ఈమధ్య శ్రీకాంత్ నటించిన చిత్రాలు భారీగా విజయాలు సాధిస్తుండటంతో ఆయన చిత్రాలకు మంచి డిమాండ్ ఏర్పడింది. 'ఓ చినదాన', 'ఆడుతూపాడుతూ', 'తప్పుచేసి పప్పు కూడు', రీసెంట్‌గా 'ఖడ్గం' చిత్రాలు వరుసగా విజయం సాధించడంతో శ్రీకాంత్ మళ్ళీ తన స్థానాన్ని పదిలపరుచుకున్నారు. తాజాగా ఆయన 'ఒట్టేసి చెబుతున్నా' అనే చిత్రంలో నటిస్తున్నారు. యూత్ హీరోలకు డిమాండ్ తగ్గుతున్న తరుణంలో సీనియర్ నటుల చిత్రాలు భారీ విజయాలు సాధిస్తున్నాయి.

